ప్రజాశక్తి

సోమవారం 26 మే 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు వలేటి కష్ణయ్య

మత విద్వేషాలను దేశభక్తిగా మార్చి

ప్రజల మధ్య అనైక్యతకు బిజెపి కుట్ర

సిపిఎం రాష్ట్ర నాయకులు వలేటి కష్ణయ్య

ప్రజాశక్తి -అద్దంకి

మత విద్వేషాలను దేశభక్తిగా మార్చి ప్రజల మధ్య అనైక్యతను పెంచి పోషించేలా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని సిపిఎం రాష్ట్ర నాయకులు వలేటి కష్ణయ్య తెలిపారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు కె.రఘుచంద్ అధ్యక్షతన సమైక్యత సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కష్ణయ్య మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని కచ్చితంగా వ్యతిరేకించాల్సిందేనని తెలిపారు. దాన్ని అణిచివేసేందుకు యావత్ ▶ 2లో

పంట కాలువల

మరమ్మతు పనులు పూర్తయ్యేనా..?

- జిల్లాలో 454 పనుల కోసం
- రూ 12.59 కోట్ల నిధులు
- సాగునీటి సంఘాలకు
- నామినేషన్ పనులు



గుర్రపుడెక్కతో నిండిపోయిన కాలువ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పంట కాలువల ద్వారా సక్రమంగా పొలాలకు సాగునీరు చేసేందుకు ప్రతి ఏటా వేసవిలో కాలువల మరమ్మతు పనులు చేపడతారు. వర్షాలు కురిసే నాటికి పనులు పూర్తి చేయాలి. పనులు పూర్తయితేనే రైతులకు మేలు. ముందుగా చేపటాల్సిన పనుల అంచనాలు రూపొందించడం,ప్రభుత్వ అనుమతులు,నిధుల మంజూరు పొందాలి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక్క ఏడాది కూడా కాలువల మరమ్మతు పనులు చేపట్టలేదు. దీంతో రైతులు నష్టపోతూ వచ్చారు. కూటమి ప్రభుత్వంలోనైనా పంట కాలువల పనులు చేపడతారని రైతులు భావించారు. అయితే కాలువల మరమ్మతు పనులు చేపట్టే పరిస్థితి కనిపించడం లేదు. కాలువ చివరి భూములకు సాగునీరు చేరాలన్నా, కాలువల ద్వారా పూర్తి స్థాయి నీటి సరఫరా జరగాలన్నా, పూడికతీత పనులు, గుర్రపుడెక్క, జమ్ము తొలగించాలి. కాలువ గట్లను పటిష్టపరచాలి. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటికి ఈ పనులు పూర్తయితేనే సేద్యం సజావుగా సాగుతుంది.కూటమి ప్రభుత్వంలో కాలువల మరమ్మత్తు పనులను సాగునీటి సంఘాల ద్వారా చేపట్టాలని నిర్ణయిచారు. ఈ మేరకు రూ.10 లక్షల లోపు పనులను టెండర్లు లేకుండా నామినేషన్ పద్ధతిపై సాగునీటి సంఘాలకు అప్పజెప్పారు. జిల్లాలో రైతుల నుంచి వసూలు చేసే నీటి తీరువా పన్నుల ద్వారా వచ్చే మొత్తాన్ని కాలువ మరమ్మతుపనుల కోసం ఖర్చు చేయాలి. జిల్లాలో నీటి తీరువా బకాయిలు ▶ 2లో

పిడుగుపాటుకు పొగాకు మండెలు దగ్ధం

▶ 6లో

పొన్నపల్లి తిరునాళ్లలో ఉద్రిక్తత

▶ 7లో

ఇంకొల్లు, పర్చూరు రోడ్డుకు మహర్దశ

▶ 4లో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ విధ్వంసం

- ఎన్ని అడ్డంకులు సృష్టించినా జగన్ పర్యటన ఖాయం
- ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుంది
- ఒంగోలు నియోజకవర్గ సమావేశంలో వైసిపి నేతల వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న వైవి. సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సష్టిస్తుందని పలువురు వైసిపి నాయకులు దుయ్యబట్టారు. స్థానిక సాయి ఐటిసిలో వైసిపి ఒంగోలు నియోజకవర్గ విస్తృత సమావేశం ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ సమావేశానికి వైసిపి ఒంగోలు నియోజకవర్గ సమన్వయ కర్త చుండూరు రవిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వైవి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలతో అధికారం చేపట్టిన చంద్రబాబు ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. అప్పులపై ప్రతిపక్షంలో ఉన్నపుడు అక్షేపించిన చంద్రబాబు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం రూ.3లక్షల కోట్లు అప్పు తెచ్చినట్లు తెలిపారు. అందులో రూ.2.75 లక్షల కోట్లు సంక్షేమం కోసం వెచ్చించిందన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కాలేజీలు రద్దు చేయడం దారుణమన్నారు. గత ప్రభుత్వం సష్టించిన సంపదను తన వాళ్లకు పప్పు బెల్లాల్లా పంచి పెడుతున్నారని దుయ్య బట్టారు. వైసిపికి ఓటు వేసిన వారిపై తప్పుడు కేసులు బనాయించి విధ్వంసం సష్టిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోని పొగాకు రైతుకు గిట్టుబాటు ధరలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి రైతులకు అండగా నిలుస్తుందని తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 28న జగన్ మెహన్ రెడ్డి పొదిలి పర్యటనకు వస్తున్నట్లు తెలిపారు. వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ అబద్దాలను నిజం చేయడంలో చంద్రబాబు నాయుడు సిద్ద హస్తులని అని ఆరోపించారు.అమరావతి పేరుతో సంపదను దోచుకుని దాచుకునే రీతిలో ఆయన వ్యవహారిస్తున్నారని తెలిపారు. వైసిపి కార్యదర్శి జూపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ చంద్రబాబు ఏడాది ▶ 2లో

దిగుబడి తగ్గి.. ధరలు లేక..

- టన్ను ధర రూ.35 వేలకు మించని వైనం
- నిలిచిన ఎగుమతులు
- ఆందోళనలో మామిడి రైతులు



ప్రజాశక్తి -శింగరాయకొండ

ఈ ఏడాది మామిడి రైతులకు కాలం కలిసి వచ్చేలా లేదు. ఓ ప్రక్క పంట దిగుబడి తగ్గింది. మరో ప్రక్క గిట్టుబాటు ధరలు లేవు. దీంతో ఏమి చేయాలో పాలు పోక రైతులు లబోదిబో మంటున్నారు. మామిడి కాయల విక్రయాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం బంగినపల్లి రకం మామిడికాయలు ధర టన్ను రూ.35 వేలు పలుకుతుంది. గతేడాది ఇదే సీజన్‌లో రూ.45 వేలు పలికింది. రసాలు రకం మామిడి కాయలు టన్ను ధర రూ.20 వేలు మాత్రమే పలుతోంది. గతేఏడాది రూ.30 వేలకు పైగా ధర లభించింది. రసాలు మామిడి కాయలను ఎక్కువగా జ్యూస్‌ల తయారీలో ఉపయోగిస్తారు. అయితే ఉక్రెయిన్ యుద్ధంగా రసాలు కాయల ఎగుమతి నిలిచి పోయింది. కొనుగోలు దారులు కూడా ముందుకు రావడం లేదు. బెంగులూరు రకం మామిడికాయల పరిస్థితి దారుణంగా ఉంది. గత మూడు సంవత్సరాల నుంచి ఈ కాయలకు విదేశీ మార్కెట్ లేదు. జ్యూస్ ఫ్యాక్టరీల నిర్వాహకులు కూడా కొనుగోలు చేయడం లేదు. దీంతో ఈ ఏడాది టన్ను రూ.5000 మించి అమ్ముడు పోయే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో నష్టాలు తప్పవని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎకరానికి కౌలు, పురుగుమందులు ▶ 2లో

కాలువపై వంతెన నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలం గుడిమెట్ట గ్రామం శంకరుని చెరువుకు నీరు వచ్చే ప్రధాన కాలువపై గల బ్రిడ్జి నిర్మాణాన్ని సంబంధిత అధికారులు మర్చిపోయారని ఆదివారం బ్రిడ్జిని సందర్శించిన సీఐటీయూ రాచర్ల మండల నాయకులు డి థామస్, జి పాపయ్య, ఎం బసవయ్య అన్నారు. వెంటనే ఇక్కడ స్థిరమైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడిమెట్ట, కొత్తపల్లె గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై శంకరుని చెరువుకు నీరు వచ్చే సప్లై ఛానల్‌పై ఉన్న బ్రిడ్జి గత సంవత్సరం కురిసిన వర్షాలకు కూలిపోయిందని



గతంలో తాత్కాలికంగా నిర్మించిన బ్రిడ్జి

అన్నారు. అప్పుడు దాదాపు పది రోజులుపాటు ఈ రహదారిపై దాదాపు 6 గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయని, కూలిపోయిన బ్రిడ్జి స్థానంలో సిమెంట్ పైపులు పెట్టి మట్టితో తాత్కాలిక బ్రిడ్జి నిర్మాణం చేశారు. వేసవికాలం అయిపోయింది. వర్షాలు మొదలయ్యాయి.

వర్షాలు బాగా కురిస్తే ఈ కాలువ వరద నీటి ప్రవాహానికి తాత్కాలిక మట్టి బ్రిడ్జి కొట్టుకుపోయే పరిస్థితి ఉందని, కావున సంబంధిత అధికారులు మేల్కొని వర్షాలు వచ్చేలోపు పర్మినెంట్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.



శిక్షణ ఇస్తున్న గ్రంథపాలకురాలు

గ్రంథాలయంలో స్టోరీ రీడింగ్‌పై శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు గ్రంథపాలకురాలు కటికల ఝాన్సీ స్టోరీ రీడింగ్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వివిధ రకాల స్టోరీలను చదివి వినిపించి అనంతరం విద్యార్థుల చేత చదివించారు. స్టోరీలలోని నీతిని విద్యార్థులు గ్రహించేలా అవగాహన కల్పించారు. ఆ తర్వాత డ్రాయింగ్, క్విజ్, ఎస్‌ఎ రైటింగ్ తదితర వాటిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వాతావరణం చల్లగా ఉండడంతో వివిధ రకాల క్రీడలు ఆడించారు. ఈ కార్యక్రమంలో పది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ ముందుండాలి

ప్రజాశక్తి-గిద్దలూరు

విద్యార్థులకు విద్య ఎంత అవసరమో క్రీడలు కూడా అంతే అవసరమని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి రామిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు, విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంపొందించే క్రీడలలో కూడా భాగస్వాములు కావాలన్నారు. తద్వారా మెదడుకు కూడా పదును దొరుకుతుందని అన్నారు. అలానే ప్రతి ఒక్కరూ కాలాన్ని వృథా చేయకుండా వినియోగించుకుంటారో వారు ఉన్నత స్థితికి చేరుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులు నేర్చుకుంటున్న ఇండోర్ గేమ్స్ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు ఎన్ ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.



ఇండోర్ గేమ్స్ నేర్చుకుంటున్న చిన్నారులు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

కాలంలో రూ.1.41 లక్షల కోట్లు అప్పులుచేసి రాష్ట్రాన్ని కుదువు పెట్టిన పరిస్థితి ఉందన్నారు. తలపై అప్పుల కుంపటి పెట్టుకుని మెడలో అవినీతి దండ వేసుకుని మహానాడు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు.

వైసిపి ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ వైసిపి నుంచి వెళ్లిన వారు టిడిపితో గొడవలు పడే పరిస్థితి తెచ్చుకున్నారని తెలిపారు. వైసిపి తరపున గెలిచి జనసేన టిడిపిలో చేరిన కార్పొరేటర్లు అక్కడ ఇమడ లేకపోతున్నారని. వారికి వైసిపి తగిన గౌరవం ఇస్తుందని, తిరిగి పార్టీ లోకి రావాలని సూచించారు. మాజీ మంత్రులుఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీని నడిపేవారు లేరనుకున్న తరుణంలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జిల్లా భాద్యతలు చేపట్టి కార్యకర్తలకు భరోసా ఇచ్చారన్నారు. అనతి కాలం లోనే కార్యకర్తలకు పూర్తి స్థాయి జోష్ నింపారన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా జగన్‌మోహన్ పొదిలి పర్యటించేది ఖాయమని ప్రకటించారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ గిట్టుబాటు ధరల కోసం రైతులు చేపట్టే ఆందోళనకు తాము అండగా నిలుస్తామని తెలిపారు. ఏఒక్క కార్యకర్తకు అన్యాయం జరిగినా సహించమని తెలిపారు. తొలుత చర్చి సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రకాశం భవన్ వద్ద నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు, కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ, నాయకులు కాకుమాను రాజశేఖర్, కుప్పం ప్రసాద్, కొమ్మూరి కనకారావు, కసుకుర్తి ఆదెన్న తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక..

బిజెపికి చెందిన వైవి. అశోక్, గౌతమ్ తదితరులు సుబ్బారెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు.

మత విద్వేషాలను దేశభక్తిగా మార్చి
ప్రజల మధ్య అనైక్యతకు బిజెపి కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

భారత దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వానికి మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. దాదాపు నెల రోజులు పూర్తవుతున్న పహల్గాం దాడుల్లో పాల్గొన్న ఉగ్రవాదులను ఇప్పటికీ పట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన ఎద్దేవ చేశారు. ఉగ్రదాడులను రెండు మతాల మధ్య దాడిగా ప్రజల్లో భాగోద్వేగాలని పెంచి మైనారిటీలను అభద్రతకు గురి చేస్తున్నారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలను మత భావోద్వేగాల్లో ముంచి వారి ఆలోచనలు మళ్లించి అంతర్జాతీయ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా వ్యవసాయ రంగం, ప్రభుత్వ రంగం, శ్రామిక రంగం కార్పొరేట్ కబంధహస్తాల్లో చిక్కుకునేలా, దేశ సంపదను కొంతమంది కొల్లగొట్టేలా తగిన పథక రచన చేస్తుందని సోదాహరణలతో వివరించారు. రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం గానీ నేటి చంద్రబాబు ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా బిజెపితో జతకట్టడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రజలు, యువత ప్రపంచంలోని విభిన్న దేశాలలో శాస్త్ర సాంకేతిక అభివద్ధి కోసం, నిరుద్యోగ నిర్మూలన కోసం, ఆయా దేశాలు చేస్తున్న కషిని గుర్తించాలన్నారు. తద్వారా భారతదేశం అభివద్ధి కోసం, ప్రపంచ అభివద్ధితో సమానంగా పోటీపడేలా ఆలోచన ఆచరణ ఉండాలన్నారు. మతం పేరుతో, కులం పేరుతో పాలకులు సష్టించే విద్వేష భావజాల యుద్ధములో భాగస్వామ్యం కావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కుల మతాలకు అతీతంగా, ఉగ్రవాదానికి మత విద్వేషాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాన్నారు. అలాంటి కషి చేయడంలో వామపక్ష పార్టీలు ముందుఉంటాయాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్.మజూందర్, సిపిఎం పట్టణ కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, సిపిఎం కార్యకర్తలు, సానుభూతి పరులు, మధ్యతరగతి మేధావులు పాల్గొన్నారు.

పంట కాలువల
మరమ్మతు పనులు పూరయ్యేనా..?

(మొదటిపేజీ తరువాయి)

రూ.19 కోట్ల వరకూ ఉన్నాయి. ఇప్పటి వరకూ రూ.2.60 కోట్లు వసూలైనట్లు తెలుస్తుంది. కాలువ మరమ్మతుల కోసం రూ.12.59 కోట్ల నిధులు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో రైతుల నుంచి నీటి పన్నులు వసూలు చేయాలి. లేదంటే రాష్ట్రప్రభుత్వం కాలువ మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాల్సిఉంది. ఇరిగేషన్ లేదా ప్రజా ప్రతినిధులు సాగునీటి సంఘాల వారికి హామీ ఇస్తేనే పనులు ముందుకు సాగుతాయి. నాలుగు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ వెంకటమురళి బాపట్ల పరిధిలోని కాలువలపై పర్యటకించారు. తక్షణమే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. కాలువల్లో నీటి సరఫరా ఈనెల 10 నుంచి నిలుపుదల చేసినందున పనులకు ఆటకం ఉండదని, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. తొలకరి వర్షాలు ముందుగా వచ్చే పరిస్థితి ఉన్నందున మరమ్మతు పనులను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం ప్రతి రెండు కిలోమీటర్లకి ఓ ఇంజినీరింగ్ అసిస్టెంట్ పనులు పర్యవేక్షించేలా ఎఇలను నియమించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గత బుధవారం నిర్వహించిన జిల్లా అభివద్ధి మండలి సమీక్షా సమావేశంలో మంత్రులు పంట కాల్వల మరమ్మతు పనులు వర్షాలు రాకముందే పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చిలో టెండర్లు పూర్తి చేసి, వేసవిలోగా పనులు ముగించాలని గతంలో ఆదేశించినప్పటికి నేటికీ టెండర్ల ప్రక్రియ పూర్తికాక పోవడంపై అసంతప్తి వ్యక్తం చేశారు. వర్షాలు మొదలవుతుంటే పనులు ఎప్పుడు చేస్తారు, ఎలా పూర్తవుతాయి. పంట కాల్వల మరమ్మతు పనులు నామమాత్రంగా నిర్వహించి బిల్లులు పెడతారంటూ ఇరిగేషన్ అధికారులను మంత్రులు నిలదీశారు. బిల్లులు వస్తాయో లేదో అన్న సందేహంతో పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని తెలుస్తుంది. గత ఏడాది సెప్టెంబర్‌లో భారీవర్షాల కారణంగా పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న పంట కాలువలకు తాత్కాలిక మరమ్మతులు చేయడానికి అప్పట్లో 148 పనులు గుర్తించారు. ఇందుకోసం రూ.7.75 కోట్ల నిధులు మంజూరయ్యాయి. టెండర్లు కూడా పిలిచారు.కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఆ పనులు పూర్తి కాలేదు. గత కొద్ది రోజులుగా వర్షాలు పడుతున్నాయి. ఈసారి రుతుపవనాలు ముందుగానే వస్తాయని చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే కాలువల్లోకి నీరు చేరి పనులు నిర్వహించడం సాధ్య పడదు. ఈనేపథ్యంలో రానున్న రెండు వారాల్లోనే మరమ్మతు పనులు చేపట్టేందుకు అనుకూలంగా ఉంటుంది.ప్రతి ఏడాది మాదిరి రానున్న వ్యవసాయ సీజన్‌లో కూడా రైతులను నష్టపోకుండా ఉండేందుకు తక్షణమే కాలువ మరమ్మతుపనులు చేపట్టి పూర్తి చేయాల్సిన అవసరం ఉంది.

దిగుబడిలేక.. ధరలు తగ్గి

(మొదటి పేజీ తరువాయి)

ఇతర ఖర్చులు కలిపి రూ.80 వేల వరకూ ఖర్చు అవుతుంది. పరిస్థితులు అనుకూలిస్తే ఎకరానికి నాలుగు నుంచి ఐదు టన్నులు దిగుబడి వస్తుంది. ప్రస్తుతం రెండు,మూడు టన్నులకు మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది మంచు కారణంగా మాడితోటలను తామర పురుగు, పెన్నుబంక లాంటి తెగుళ్లు ఆశించాయి. వాటి నివారణకు కోసం రైతులు పలుమార్లు మందులు పిచికారీ చేశారు. ఫలితంగా వారిపై అదనపు భారం పడింది. ప్రతి ఏడాది మామిడి కాయల కోతలు తొలుత కర్నూలు, తర్వాత న్యూజివీడు, తెలంగాణా, ఉలవపాడు, గూడూరు,తిరుపతి ప్రాంతాల్లో ప్రారంభం కావాల్సిఉంది.

ఈ ఏడాది అన్ని ప్రాంతాల్లో ఒకేసారి ప్రారంభమయ్యాయి. ఫలితంగా ధరలు పెరగడం లేదు. టన్ను రూ.50 పలికితే తమకు గిట్టుబాటు అవుతుందని, లేక పోతే నష్టాలు తప్పవని రైతులు చెబుతున్నారు.మరో నెల రోజుల్లో మామిడి సీజన్ ముగియనుంది.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి-దర్శి

ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని దర్శి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కంచర్ల శ్రీనుబాబు, రమేశ్వర చారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహక నగదును అందజేశారు. అనంతరం ఉత్తమ విద్యార్థులను ఘనంగా సంజీయుల సమక్షంలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపీ బీసీ కమిషన్ సభ్యులు కుందుర్తి గురవాచారి, ఏపీ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసులు, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సింహాద్రి కనకాచారి, సిఐ ముళ్ళ పూడి రాజా, బాపట్ల బిజెపి అధ్యక్షులు బంగారు బాబు పాల్గొన్నారు.

శాస్త్రీయ సమాజమే లక్ష్యం

జెవివిలో సభ్యులుగా చేరాలి

రాష్ట్ర నాయకులు మురళీధర్

ప్రజాశక్తి-పొదిలి

గత 37 సంవత్సరాలుగా శాస్త్రీయ సమాజ ఏర్పాటు లక్ష్యంగా పనిచేస్తున్న జనవిజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరాలని ఉపాధ్యాయులు, డాక్టర్లు లాయర్లు, ఇంజనీర్లు, విద్యావంతులను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.మురళీధర్ కోరారు. జెవివి ప్రకాశం జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం శనివారం పొదిలిలోని ఎన్జీవో హోంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లా డుతూ 28, ఫిబ్రవరి 1988న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మూఢనమ్మకాల నిర్మూలన కోసం, పర్యావరణ పరి రక్షణ, సామాజిక న్యాయం, అందరికీ నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కల్పించబడాలని ఆశయాల కోసం జెవివి ఏర్పడిందన్నారు. సైన్స్ అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అం దుబాటులోకి రావాలని, ప్రపంచ శాంతి కోసం దేశాధినేతలు కృషి చేయాలని అన్నారు. జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు వి.మాల కొండారెడ్డి, పి.స్వరూపారెడ్డిలు మాట్లా డుతూ సమాజంలోని ఆర్థిక, సామాజిక తదితర అన్ని సమ స్యలకు సైన్స్ మాత్రమే శాస్త్రీయ పద్ధతిలో పరిష్కారం చూపగలదనీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైన్స్‌కు, పరి శోధనలకు, సామాజిక శాస్త్రాల అధ్యయనానికి తగినన్ని నిధులు కేటాయించి ప్రోత్సాహించాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ యు.భాస్కర్, షేక్ బషీ రున్నీసా బేగంలు మాట్లాడుతూ సామాజిక స్పృహను, దేశభక్తిని పెంపొందించేందుకు జెవివి కృషి చేస్తున్నదన్నారు. పిల్లల్లో సృజనాత్మకత పెంచేందుకు వారిని ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.జయప్రకాష్ మాట్లాడుతూ జూలై 15లోగా అన్ని మండలాల్లో సభ్యత్వ నమోదు కాంపెయిన్ పూర్తి చేసి, ఆయా మండలాల మహాసభలు జూలై నెలలోగా నిర్వహించుకోవా లనీ, జిల్లా మహాసభలు ఆగస్టు 9వ తేదీన గిద్దలూరులో నిర్వహించాలని జిల్లా కమిటీ సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, యు.వెంకట్రావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యస్.యం.డి.రఫీ, బి.దేవప్రసాద్, జి. శ్రీనివాసరెడ్డి,ఎ. విశ్వరూపం, వి.వెంకటేశ్వర్లు, యస్.వి.రంగారెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జన విజ్ఞాన వేదిక నాయకులు

ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-వేటపాలెం



గాయపడిన శివాజీ

ఇసుక క్వారీలో ట్రాక్టర్ ఎక్కే క్రమంలో కాలు జారి ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని దేశాయిపేట పంచా యతీ విఘ్నేశ్వర కాలనీ ఇసుక క్వారీలో ఆదివారం చోటు చేసుకుంది. వేటపాలెం ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. గోపాల నగర్‌కు చెందిన పిగిలి వాసు పుల్లయ్య (35) కుటుంబ వివాదాలతో విడిగా ఉంటున్నారు. ట్రాక్టర్‌ను లీజుకు తీసు కుని విఘ్నేశ్వర కాలనీలోని ఇసుక క్వారీకి వెళ్ళాడు. ఇసుక లోడింగ్ కోసం ట్రాక్టర్‌ను పార్క్ చేసి, ట్రాక్టర్‌ను వాలు ప్రాంతంలో ఆపి ఉంచి ఆ సమయంలో ట్రాక్టర్ నుంచి దిగి, లోడ్ చేసిన తర్వాత డ్రైవర్ సీటుపై కూర్చోవడానికి ప్రయ త్నించాడు. కాలు జారి ట్రాక్టర్ కింద పడిపోయాడు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కదిలి అతని ఛాతీపైకి దూసుకెళ్లింది. అతని ఛాతీ వద్ద తీవ్ర గాయమైంది. చీరాలలోని ఏరియా హాస్పటల్ తరలించారు. మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారిం చారు. మృతుడి తల్లి పిగిలి కోటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.



సుందరయ్యకు నివాళులర్పిస్తున్న దృశ్యం

పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళి

ప్రజాశక్తి-పిసిపల్లి


పుచ్చలపల్లి సుందరయ్యకు ఆదివారం పెద ఇర్లపా డులోని ఆదిఆంధ్ర కాలనీలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతి థిగా పాల్గొన్న మహేష్ మాట్లాడుతూ కుల వివక్షకు, ఆర్థిక అసమానతలకు, వ్యతిరేకంగా పోరాడిన ధన్యజీవి పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమాన్ని తన ఇంటి నుండే మొదట ప్రారంభించి దేశవ్యాప్తంగా నిర్మింపజేశారని తెలిపారు. మొదట ఆయన చిత్రపటానికి అత్యాల ఏలియా, మోషే, అద్దంకి ఆనందరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వేసవి కాలంలో వడదెబ్బ నివారణ కోసం అవసరమైన హోమియో మందులను వైద్య విద్యార్థులు ప్రేమ్‌చంద్, ధ్యాన్ చంద్‌లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఇమానియేలు, అరిగల సామ్సన్, నాగయ్య, మహిళలు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి భరోసా

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

సీఎంఆర్ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి సీఎం చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని, కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని మంత్రి స్వామి అన్నారు. ఆదివారం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు మంత్రి సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 49 మంది లబ్ధిదారులకు రూ.35 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల విద్య, వైద్యం, ఆరోగ్యానికి మా ప్రభుత్వం మెదటి ప్రాధాన్యతఅని పేర్కొన్నారు. 70 ఏళ్ళు దాటిన వారికి పిఎమ్‌జెవై కింద రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామన్నారు. పొగాకు రైతు సమస్యలపై వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందన్నారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో పొగాకు రైతులు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. నాడు జగన్‌కి పొగాకు రైతుల సమస్యలు కనపడలేదా అని ప్రశ్నించారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందన్నారు. బయ్యర్లు, కంపెనీలతో మాట్లాడి పొగాకు రైతులకు న్యాయం చేస్తామన్నారు. పొగాకు రైతుల నుంచి చివరి ఆకు వరకు కొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి టిడిపి అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, దావగూడూరు మాజీ సర్పంచి చదలవాడ బ్రహ్మేంద్రం, దావగూడూరు శ్రీ చెన్న కేశవ స్వామి దేవాలయ మాజీ ఛైర్మెన్ బత్తిన బ్రహ్మయ్య, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి డోలా

టీడీపీ నాయకుడిపై తమ్ముళ్ల దాడి

కె.బిట్రగుంటలో రెండు గ్రూపుల మధ్య వివాదం

ప్రజాశక్తి-టంగుటూరు



గాయపడిన శివాజీ

జరుగుమల్లి మండలం కె.బిట్ర గుంట గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు వట్టిగుంట శివాజీపై అదే పార్టీకి చెందిన మరో వర్గం వారు దాడి చేశారు. చేతులతో పిడిగుద్దులు గుద్దారు. ఆదివారం ఉదయం గ్రా మంలో టీ తాగుతుండగా అదే గ్రామానికి చెందిన పలువురు దాడి చేసి గాయపరిచినట్లు క్షతగాత్రుడు శివాజీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తీవ్ర గాయాలతో వైద్య చికిత్స కోసం కొండపి ప్రభుత్వ వైద్యశాలలో చేరారు. గత నెల ఏప్రిల్ 14న గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఊరేగింపును గ్రామంలో పలువురు అడ్డుకున్నారు. అడ్డుకున్న ఘటనపై కెవిపిఎస్ నాయకులు, రాష్ట్ర నాయకులు జోక్యం చేసుకోవడంతో జరుగుమల్లి పోలీసులు కేసు నమోదు చేశా రు. కేసు పెద్దదై గ్రామంలో వివాదాలు చోటు చేసుకు న్నాయి. గ్రామంలో టిడిపి రెండు గ్రూపులు ఉన్నాయి. రెండో గ్రూపుకు చెందిన వారు మాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టిస్తావా అని బజారులో టీ తాగుతున్న శివాజీని 12 మంది తీవ్రంగా కొట్టుకుంటూ వెళ్లారు. మోహం మీద కొట్టుకుంటూ బూతులు తిట్టుకుంటూ పరుష పదజాలం ఉపయోగిస్తూ తిట్టారు. వైద్య చికిత్సకై కొండపి ప్రభుత్వ వైద్యశాలలో చేరి చికిత్స పొందుతున్నారు. కొండపి పోలీసులు కేసు నమోదు చేసినట్లు శివాజీ తెలిపారు.



అన్వేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు అన్వేష్‌కు సన్మానం

ప్రజాశక్తి-మద్దిపాడు

వైసీపీ సంతనూతలపాడు యువజన విభాగం అధ్యక్షుడిగా అన్నంగి గ్రామానికి చెందిన పల్లపాటి అన్వేష్ నియమితులయ్యారు. ఆదివారం మద్దిపాడులోని పార్టీ కార్యాలయంలో అన్వేష్‌ని నియోజకవర్గ ఇన్చార్జి మెరుగు నాగార్జున పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చినందుకు మెరుగు నాగార్జునకు కృతజ్ఞతలు తెలిపారు. అన్వేష్‌ను అభినందించిన వారిలో ఎంపీపీ వాకా అరుణకోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, ఘడియపూడి సర్పంచ్ రామాంజనేయులు, మల్లవరం సర్పంచ్ సుబ్బారెడ్డి, దుద్దు వినోద్ కుమార్, మహేష్, ఇతర నాయకులు ఉన్నారు.

విభేదాలు వీడి ఐక్యంగా పని చేయండి

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

గ్రామంలో విభేదాలు వీడి అందరూ ఐకమత్యంతో కలిసి పని చేసి పార్టీని బలోపేతం చేయాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని వద్దిమడుగులో పోలేరమ్మ ఉత్సవ కార్యక్రమం సందర్భంగా వద్దిమడుగు నీటి సంఘం అధ్యక్షులు ఏరువా గురవయ్య ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ కార్యకర్త లను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే కృషి చేయాలన్నారు. అసంపూర్తిగా నిలిచిన వద్దిమడుగు చెరువు పనులు, పొదిలి-మార్కా పురం జాతీయ రహదారి, వద్దిమడుగు నుంచి వాగు మడుగు ఎదురాళ్లపాడు అడ్డ రోడ్డు వరకు రోడ్డును ఏర్పా టు చేయాలని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మూరబోయిన బాబురావు, మాజీ మండల కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, కనకం నరసింహారావు, వెలు గొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, పెరికే సుఖదేవ్, కాట్రగుంట మాజీ ఎంపీటీసీ కందేర నాసరయ్య, మాజీ సర్పంచ్ గంటా రమణారెడ్డి, మువ్వా కా టంరాజు, యర్రారెడ్డి, కందుల రామిరెడ్డి, కోడే గురవయ్య, ఏరువా గురవయ్య, త్రిపురాంతకుడు, కాశీరాం, శంకర్, సాగనబోయిన కోటేశ్వరరావులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

నాగులుప్పలపాడు ఎస్ఐగా రజియా సుల్తానా

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ

నాగులుప్పలపాడు ఎస్ఐగా షేక్ రజియా సుల్తానా ఆదివారం బాధ్య తలు స్వీకరిం చారు. గతంలో ఈమె జరుగుమల్లి, దిశా పోలీ స్ స్టేషన్లలో విధులు నిర్వ హించారు. ప్రస్తు తం ఎస్పి కార్యాల యంలో ప్రత్యేక స్పం దన సెల్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ రజి యా సుల్తానా మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. మండల ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రస్తుతం నాగులుప్పలపాడు మండలంలో పనిచేస్తున్న ఎస్ఐ బి.శ్రీకాంత్‌పై అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సెలవుపై వెళ్ళినట్లు సమాచారం.

జగనన్న పోరుబాటను విజయవంతం చేయాలి

మాజీమంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-సింగరాయకొండ

పొగాకు రైతుల కోసం 28న పొదిలిలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కోరారు. ఆదివారం ఆయన కొండెపి నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులతో, ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. 28వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పొదిలికి వచ్చి పొగాకు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడతారని, పొగాకు రైతుకు అండగా ఉండేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ముందుంటారని ఈ సందర్భంగా వివరించారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక టీఎం రావు ఉన్నత పాఠశాల్లో 1994 - 95 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ రంగాల్లో పనిచేస్తూ ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడిన ప్రతి ఒక్కరూ ఈ ఆత్మీయ సమ్మేళనం పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఒకరికొకరు పరిచయం చేసుకుంటూ ఆత్మీయతను పంచుకున్నా రు. 30 ఏళ్ల తర్వాత అందరూ ఒక వేదికపై కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఆ నాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ పాఠశాల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు.



నూతన కమిటీ ఇదే

నాలుగోతరగతి ఉద్యోగుల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - అద్దంకి

ఎపి పంచాయతీ రాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా జరిగాయి. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద కొరిశపాడు సమితికి సంబంధించిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఈవి శివప్రసాద్ తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా బి పద్మావతి, ప్రెసిడెంట్ సుధీర్, వైస్ ప్రెసిడెంట్ డి దేవరాజ్, సెక్రెటరీ ఓ ఏడుకొండలు, జోన్ సెక్రటరీగా ఆర్ సుప్రజ, ట్రెజరర్ ఎస్ సుదీప్, కో ఆప్షన్ నెంబర్‌గా టి సంగీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడేళ్ల పదవిలో కొనసాగుతారని ఎన్నికల అధికారిగా వై పోలయ్య, ఎన్నికల పరిశీలకులు ఈవి శివప్రసాద్ తెలిపారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరంలో శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో విజయవాడ హెల్ప్ హాస్పిటల్ వైద్యులు ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. గుండె వైద్య శిబిరంలో 80 మందికి వైద్య పరీక్షలు చేశారు. వీరిలో 16 మందిని విజయవాడ హెల్ప్ హాస్పటల్‌కు వైద్యం కోసం సిఫార్సు చేశారు. ఆయాసం, గుండె దడ, గుండె నొప్పి, గుండె బరువుగా ఉండడం, తల తిరగటం, ఎడమ చేయి లాగటం, ఎక్కువ కాలంగా బీపీ, షుగర్ ఉన్న వారికి, గుండె స్కానింగ్, ఈసీజీ, ఎకో స్కానింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఏలూరి ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. కంటి వైద్యంతోపాటు ఇతర వ్యాధులకు వైద్య సేవలు అందించడం అభినందనీమని పేర్కొన్నారు. వైద్య శిబిరం ఏర్పాట్లకు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, నిమ్మల సాంబయ్య, పోపూరి హనుమంతరావు, కొరటాల వీరయ్య చౌదరి సహకరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు వీరయ్య, ప్రభాకర్, జెవై రాజు, సుబ్బాయామ్మ, కొల్లా శ్రీను, వాసు, సరోజినీ పాల్గొన్నారు.

ఎండియు వాహనాలను కొనసాగించాలి

ప్రజాశక్తి - రేపల్లె

ఎండియు రేషన్ వాహనాలు కొనసాగించి వాహన దారులు, అసిస్టెంట్లకు ఉపాధి కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఎండియు వాహనదారుల సమావేశం ఆదివారం నిర్వహించారు. జిల్లాలో సోమ వారం జరగబోయే ధర్నాను జయప్రదం చేయాలని కోరా రు. ఎండియు వాహనాల రద్దు ద్వారా వాహన దారుల, అసిస్టెంట్లు 18500 కుటుంబాలు రోడ్డున పడుతున్నా యని అన్నారు. వీరిని కొనసాగించటానికి 2027 వరకు ఒప్పందం ఉన్నప్పటికీ జూన్ 1 నుంచి రద్దు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించటం మోసం చేయట మేనని అన్నారు. వాహన దారులు వాహన కొనుగోలు కోసం బ్యాంకుల వద్ద తీసుకొన్న రుణం తాలూకా ప్రతినెల ఈఎంఐలు చెల్లించాల్సి ఉందని, ఇంకా 20 నెలల పాటు చెల్లించాలని, ప్రభుత్వం తాము చెల్లిస్తామని ప్రకటనలు చేయటం మోస పూరితం అన్నారు. కుటమి ప్రభుత్వంలో ఉపాధి కల్పిస్తాం, కొత్త ఉద్యోగాలు ఇస్తామని చెబుతూ ఉపాధి పొందుతున్న ఎండియు వాహన దారులు, అసిస్టెంట్లను తొలగిస్తామని చెప్పటం దారుణమని అన్నారు. ఇప్పటి వరకు ఆధార్



పోస్టర్ ప్రదర్శిస్తున్న సిఐటియు నాయకులు

ఈకెవైసీ వంటి కీలక సేవలు ఎండియు వాహనదారులే చేశారని తెలిపారు. ప్రతి ఇంటికి బియ్యం అందిస్తూ ప్రజలకు దగ్గరగా చేరువయ్యారని, ఈ పథకం బాగుందని సాక్షాత్తు ఇప్పటి ముఖ్యమంత్రి గతంలో ప్రకటించారని, వీటి తొలగింపు వల్ల వృద్ధులు, వికలాం గులు సకాలంలో రేషన్ ఇంటి వద్దకు అందదని అన్నారు. రోజువారి కూలీలు సాయంత్రం పూట ఇళ్ల వద్ద తీసుకునే సేవలు కోల్పో తారని, రాజకీయ కోణంతో కాకుండా ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఎండియు వాహనాలు కొన సాగించాలని అన్నారు. వాహనాలు ప్రారంభంలో రూ.60 వేలు సొంత డబ్బు వాహనాల కొనుగోలుకు డిగ్రీ, పిజీలు చదువుకొన్న నిరుద్యోగులు చెల్లించారని తెలిపారు. అప్పటి నుండి వాహనాల మరమ్మత్తులు కూడా వాహన దారులే చేయిం చుకుంటు న్నారని అన్నారు. ఎండియు వ్యవస్థ రద్దు చేయవద్దని, మరింత మెరుగుపర్చాలని కోరారు. దీనితో పాటు రేషన్ షాపుల వద్ద కూడా సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వాహనాల ద్వారా అక్రమ రవాణా జరుగుతుందనే నేపంతో ప్రజలకు ఇంటి వద్ద బియ్యం అందించకుండా డిపోల వద్దనే తెచ్చుకో మనటం సరైంది కాదని పేర్కొన్నారు. యధాతథంగా ఎండియు వాహనదారులను, అసిస్టెంట్ల ను కొనసాగించాలని కోరారు. సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గోరిపర్తి గోపి మాట్లాడు తూ తామంతా ఎండియు వాహనాల మీదే ఆధారపడి ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు. ఎండియు వాహన దారులను రోడ్డున పడేయడాన్ని నిరశిస్తు కలెక్టర్ కార్యాలయం సోమవారం వద్ద జరిగే ధర్నాకు ఎండియు వర్కర్లందరూ తరలి రావాలని కోరారు. సమావేశంలో టి రవి, అంజన్ కుమార్, ఎస్కె రసూల్, కె గోపి, ధనుజయరావు పాల్గొన్నారు.

పర్చూరు- ఇంకొల్లు రోడ్డుకు మహర్దశ

- రూ. 23.88 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- వైసిపి పాలనలో నాలుగేళ్లుగా ప్రజలకు నరకం
- ఈ నెల 28న రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్, పర్చూరు

పర్చూరు, ఇంకొల్లు పాత మద్రాస్ రోడ్డుకు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు కృషితో ఎట్టకేలకు మోక్షం కలిగింది. గత వైసిపి పాలనలో రోడ్డు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఇప్పటివరకు ప్రజలు తీవ్ర నరకయాతన అనుభవించారు. ఈ సమస్యను ఎంఎల్ఎ ఏలూరి ప్రభుత్వం, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రోడ్డు నిర్మాణానికి రూ.23.88 కోట్లు మంజూరు చేసింది. పర్చూరు, ఇంకొల్లు కిలోమీటర్ 0/375 నుంచి 19/680 వరకు రోడ్డు విస్తరణ, పటిష్టంగా బలోపేతం



ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

చేయాలని ఆదేశించింది. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ఆదేశించింది.

వైసిపి నేత తీరుతో అర్ధాంతరంగా ఆగిన పనులు

వైసిపి ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. అప్పటి వైసిపి నేత అక్రమ వ్యవహారంతోనే పనులు ఆగాయంటూ ఆ పార్టీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి బహిరంగంగా గళం ఎత్తడమే సాక్షిభూతంగా నిలుస్తుందని టిడిపి నేతలు చెబుతున్నారు. గత వైసిపి పాలన ఐదేళ్లలో రహదారులన్నీ అస్తవ్యస్తంగా మారాయి.

28న రోడ్డు పనులకు శంకుస్థాపన

ఇంకొల్లు, పర్చూరు రహదారి నిర్మాణానికి ఈనెల 28న శంకుస్థాపన చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశించారు. సరైన రహదారి లేక ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మాణం శరవేగంగా చేపట్టాలని సూచించారు. తన విజ్ఞప్తి మేరకు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన ప్రభుత్వానికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

శిథిలావస్థలో తహశీల్దారు కార్యాలయం




భట్టిప్రోలు తహశీల్దారు కార్యాలయ భవనం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నిత్యం ప్రజలకు పలురకాల సేవలు అందించే తహశీల్దారు కార్యాలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. గోడలు పగుళ్లిచ్చి సిబ్బందికి ఆందోళన కలిగిస్తుంది. 1999లో ప్రారంభించిన కార్యాలయ ప్రాంగణంలో మండల పరిషత్ కార్యాలయం కూడా ఉంది. అప్పట్లో దాతలు ఇచ్చిన ఈ స్థలంలో తహశీల్దారు కార్యాలయం తోపాటు మండల పరిషత్ కార్యాలయం కూడా నిర్మించారు. రైతుల నుండి నీటి తీరువా వసూళ్లు చేస్తుంటారు. విద్యార్థులకు అవసరమైన ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డుల మంజూరు, ప్రజలకు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు భూముల రికార్డుల నమోదు వంటి అనేక రకాల సేవలు అందించే కార్యాలయానికి ప్రత్యేకంగా ఎలాంటి నిధులు ఉండవు. మండల పరిషత్ కార్యాలయానికి ప్రభుత్వం ఏదో రూపంలో నిధులు విడుదల చేస్తూ ఉంటుంది. దీంతో ఆ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మండల పరిషత్ కార్యాలయ అభివృద్ధికి కూడా పాలకవర్గ సభ్యుల ఆమోదంతో నిధులు వెచ్చించి పనులు జరిపించుకుంటూ ఉంటారు. ఒకే ప్రాంగణంలో ఉన్న ఈ రెండు కార్యాలయాల్లో దక్షిణ భాగంలో సింగల్ భవనంగా తహశీల్దారు కార్యాలయం ఉండగా దానిని ఆనుకొని అన్ని రంగులతో రెండంతస్తుల భవనంగా మండల పరిషత్ కార్యాలయం ఉంటుంది. నిత్యం ప్రజా సమస్యలపై ఆయా ప్రజా సంఘాలు కూడా ధర్నాలు, నిరాహార దీక్షలు ఈ కార్యాలయం వద్ద జరిపిస్తూ తహశీల్దారుకు వినతి పత్రాలు అందిస్తూ ఉంటారు. అప్పట్లో నిర్మించిన కార్యాలయంలో కనీసం విఆర్ఒలు విధులు నిర్వహించుకునేందుకు గదులు లేక నానా అవస్థలు పడుతున్నారు. కార్యాలయంలో ఎల్లప్పుడూ విఆర్ఒలు, సిబ్బంది, చౌక ధరల దుకాణదరులతో సమావేశాలు నిర్వహిస్తూ ఉంటారు. కనీసం ఈ భవనంలో సమావేశ మందిరం కూడా లేకపోవడంతో తహశీల్దారు విధులు నిర్వహించే గదిలోనే అన్ని సమావేశాలు చేపట్టాల్సి వస్తుంది. ఎక్కువ మంది కూర్చునేందుకు వీలులేక కొందరు గేటు బయట ఉండాల్సిన దుస్థితి నెలకొంటుంది.

లోతట్టు ప్రాంతంగా తహశీల్దారు కార్యాలయం

తహశీల్దారు కార్యాలయం పల్లపు ప్రాంతం కావడంతో అధిక వర్షాలు సమయంలో కార్యాలయం చుట్టూ నీరు నిలబడి అధికారులు, సిబ్బంది కార్యాలయానికి వచ్చే ప్రజలకు తీవ్ర ఆటంకంగా మారుతుంది. కార్యాలయ నిర్మాణ సమయంలో ప్రక్కనే ఉన్న భట్టిప్రోలు, వెల్లటూరు రహదారి లోతట్టుగా ఉండేది. క్రమక్రమేనా రహదారి అభివృద్ధి చెందుతూ ఉండటంతో కార్యాలయం పల్లపు ప్రాంతంగా మారింది. దీనివలన వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యల దృష్ట్యా కూటమి ప్రభుత్వం తహశీల్దారు కార్యాలయం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇదే ప్రాంతంలో రేపల్లె శాసన సభ్యులు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ చొరవ చూపి లోతట్టుగా ఉండి శిథిలావస్థకు చేరిన కార్యాలయాలు పరిశీలించి నిధులు మంజూరు చేసి నూతన భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టాలని కోరుచున్నారు.



పగిలిపోయిన కార్యాలయ భవన గోడలు

బియ్యం కార్డుకు కష్టాలెన్నో..?

- హౌస్ మ్యాపింగ్‌ను ప్రామాణికం చేయడంతో లబ్ధిదారులకు ఇక్కట్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కూటమి ప్రభుత్వం నూతన బియ్యం కార్డుల మంజూరునకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 7 నుంచి వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. దీంతో ఎంతో కాలంగా కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజల్లో ఆశలు చిగురించాయి. అయితే దరఖాస్తుల ప్రక్రియలో పలు సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు సాంకేతిక సమస్యల కారణంగా సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి రావడంతో లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

హౌస్ మ్యాపింగ్ ప్రామాణికంగా..

హౌస్ మ్యాపింగ్‌ను ప్రామాణికంగా తీసుకొని రేషన్ కార్డులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వాలంటీర్లతో ఆధార్ నంబరుతో హౌస్ మ్యాపింగ్ చేశారు. అందులో చాలావరకు తప్పులతడకగా ఉండటంతో అలాంటి వారికి ప్రస్తుతం శాపంగా మారింది.కొత్త జంటలు దరఖాస్తు చేసుకొనేందుకు ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఉమ్మడిగా ఉన్న కుటుంబాలు ప్రస్తుతం విడిపోయి వేర్వేరుగా ఉంటున్నప్పటికీ మ్యాపింగ్ ఒకేచోట ఉంటున్నట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తుండటంతో నిరాశ చెందుతున్నారు.కార్డు కావాల్సిన వారు, తప్పుల సవరణ, చిరునామా మార్పు, ఆధార్ సంఖ్య సవరణకు చాలామంది సచివాలయాలకు తరలివస్తున్నారు.



రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలు

సేవా రుసుముల వసూలు..

నూతన కార్డు మంజూరు, మార్పు, చేర్పులకు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయమని ఉచితంగా దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్ చేస్తారని ప్రభుత్వం మొదట్లో ప్రకటించింది. అయితే ప్రతి పనికి రూ.24 వసూలు చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో చూపించిన విధంగా తాము ఛార్జీలు వసూలు చేస్తున్నామని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు.

సవరణలకు అవకాశం ఏదీ..

చనిపోయినవారి పేర్లు తొలగింపునకు మాత్రమే అవకాశం కల్పించారు. రేషన్ కార్డులో తప్పుగా నమోదైన కుటుంబ సభ్యుల సంబంధాలను సరి చేసుకోవాలన్నా, కార్డులోంచి తొలగించాలన్నా ఆన్‌లైన్ ఆప్షన్లు ఇవ్వలేదు. హౌస్ మ్యాపింగ్ సరి చేయడానికి సచివాలయ ఉద్యోగులకు అవకాశం లేకపోవడంతో నూతన కార్డులు పొందాలనుకునే కుటుంబాలు నిరాశగా వెనుదిరుగుతున్నారు. హౌస్ మ్యాపింగ్‌తో సంబంధం లేకుండా ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకొని నూతన కార్డుల మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కొత్త కార్డు పొందలేకపోతున్నా

కాటిపల్లి కుమారి, యర్రగొండపాలెం



హౌస్ మ్యాపింగ్‌లో పేర్లు తొలగించుకొని కొత్త కార్డు తీసుకొనేందుకు వీలు కావడం లేదు. దీంతో కొత్త కార్డు పొందడం కష్టంగా మారింది. నాలుగేళ్ల నుంచి కార్డు కోసం ఎదురు చూస్తున్నా. కార్డు లేని కారణంగా సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నా.

ఆధార్ ప్రామాణికంగా కార్డులు మంజూరు చేయాలి

పరిమి కోటేశ్వరరావు, చాపలమడుగు



కొత్త బియ్యం కార్డు పొందేందుకు పెట్టిన లింకులన్ని తొలగించాలి. ప్రస్తుతం పెట్టిన షరత్తులతో కార్డు పొందడం కష్టం. ప్రభుత్వం పేదలకు కార్డులు ఇవ్వాలనే ఆలోచన ఉంటే షరత్తులన్నీ తొలగించి ఆధార్ ప్రామాణికంగా రేషన్‌కార్డులు మంజూరు చేయాలి.

ఒంగోలు కార్పొరేషన్ అధికారుల వినూత్న ఆలోచన

పురాతన రావిచెట్టు రీప్లాంటేషన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగర పాలక సంస్థ అధికారులు ఓ వినూత్న ఆలోచనకు తెరలేపారు. పురాతన రావి చెట్టును నరికి వేయకుండా వేళ్ళతో సహా మరో చోట నాటారు. ఈ సందర్భంగా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని జిల్లా గ్రంథాలయం సమీపంలోని 30-40 ఏళ్ళ నాటి పురాతన రావి చెట్టును వేళ్ళతో సహా మరో చోట నాటామన్నారు. హైదరాబాద్‌కు చెందిన అన్వర్ అనే వ్యక్తికి చెట్లను నరికివేయకుండా వేళ్లతో సహా వేరొక చోట నాటే అనుభవం ఉందన్నారు. ఆయన సాయంతో రావి చెట్టు కొమ్మలను మాత్రమే తొలగించి అధునాతన పరికరాల సహకారంతో చెట్టు వేళ్ళతో సహా తిరిగి నాటామన్నారు.



రావి చెట్టు చుట్టూ మట్టిని తొలగిస్తున్న పొక్లెయినర్

ఇలాంటి చర్యలు పర్యావరణ హితాలని తెలియజేశారు. రానున్న కాలంలో పురాతన వృక్షాలను వేళ్ళతో సహా నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అధికారులక ఎసూచనలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

పవన్ కల్యాణ్‌పై దుష్ప్రచారం చేస్తే సహించం

జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌పై వైసిపి ముసుగులో కొందరు కుట్ర పన్నుతున్నారని, వాటిని ఖండిస్తున్నట్లు జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఎపి లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్ ఆరోపించారు. స్థానిక జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో షేక్ రియాజ్ మాట్లాడారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సినిమా ఇండస్ట్రీ మంచి కోరుకునే వ్యక్తులలో ఒకరని తెలిపారు. గతంలో పవన్ కళ్యాణ్ సినిమాలు విడుదలవుతున్న సమయంలో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డిని కోరితే వైసిపి కార్యకర్తలు టిక్కెట్ల ధరలు తగ్గించారన్నారు. జిల్లా స్థాయిలో సంయుక్త కలెక్టర్లు, తహాశీల్దార్లను థియేటర్ల వద్ద డ్యూటీలు చేయించిన సందర్భాలూ ఉన్నాయన్నారు. పద్మవిభూషణ్ తీసుకున్న వ్యక్తి మెగా స్టార్ చిరంజీవిని కూడా గత ప్రభుత్వంలో అగౌరపరచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వైసిపి



మాట్లాడుతున్న షేక్ రియాజ్

ముసుగు వేసుకొని ఇండస్ట్రీలోని కొంతమంది తమ సినిమాలకు రేట్లు పెంచాలని, పవన్ కళ్యాణ్ చేతులు పట్టుకొని అడిగిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. పవన్ కళ్యాణ్ సినిమాకి బంద్ ప్రకటించాలని పేర్కొనటం నీచమైన చర్య అని మండిపడ్డారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో జరుగుతున్న పరిణామాలపై కేంద్ర హోం శాఖను రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హోం సహాయం కోరితే వైసిపి నాయకులు పేర్ని నాని ప్రశ్నించే వారిని జైలులో పెడతామంటున్నారని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి కాకముందే పవన్ కళ్యాణ్ సినిమాలకు కమిట్ అయ్యారని తెలిపారు. నిర్మాతలకు నష్టం రాకూడదనే ఉద్దేశంతో వాటిని పూర్తి చేస్తున్నారన్నారు. ఇటీవల ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డిపై ఆరోపణలు చేస్తే ఆయన వర్గం స్పందించిందని, దీంతో టిడిపి నేతలు జడా బాలనాగేంద్రం, బాలినేనిపై విమర్శలు గుప్పించిన విషయాన్ని మీడియా ప్రశ్నించగా అది వ్యక్తుల మధ్య జరిగే విషయని, పార్టీ పరంగా తీసుకోమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ముగ్గురు ఒకే మాటపై ఉండి దేశం, రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నారన్నారు. పవన్ కళ్యాణ్‌పై ఎవరైనా ఆరోపణలు చేసినా, పార్టీ పరంగా ఏదైనా జరిగితే కచ్చితంగా చర్చిస్తామని రియాజ్ తెలిపారు. ఈ సమావేశంలో కనిగిరి నియోజకవర్గ నాయకులు వరికూటి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టెం ప్రసాద్, కార్యదర్శి చనపతి రాంబాబు పాల్గొన్నారు.



ఓబన్న పాలెంలో పర్యటిస్తున్న న్యాయవాదులు

వివాద రహిత గ్రామంగా ఓబన్నపాలెం

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ఆధునికయుగంలో వివాద రహిత గ్రామంగా గుర్తింపు పొందడం అభినందనీయమని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. జిల్లాన్యాయ సేవాధికార సంస్థ లిటిగేషన్ ఫ్రీ గ్రామాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా నాగులుప్పలపాడు మండలం ఓబన్నపాలెం గ్రామాన్ని న్యాయవాదుల బందం ఆదివారం సందర్శించింది. ఓబన్నపాలెం గ్రామం గత కొంత కాలంగా వివాద రహిత గ్రామంగా నమోదు అయ్యింది. అందులో భాగంగా జిల్లా లోక్ అదాలత్ చైర్మన్ మరియు సెక్రటరీ సూచనలతో ప్యానల్ అడ్వకేట్ అడె రామ సుబ్బారావు, పారా లీగల్ వాలంటీర్ పెంట్యాల శ్రీనివాసరావు గ్రామంలోని పలువురు పెద్దలను, యువతను, ప్రజాప్రతినిధులును కలసి ఓబన్నపాలెం వివాద రహిత గ్రామంగా గుర్తింపు పొందిన విషయం గురించి వారికి తెలిపారు. ప్రజలు శాంతియుతంగా, సమస్యలు లేకుండా కలిసి మెలసి జీవించాలని గ్రామ ప్రజలకు సూచించారు. జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ, ఉచిత న్యాయం, లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ పక్రియ, చట్టాలను గురించి అవగాహన కల్పించారు. ఆధార్ కార్డు లేని పిల్లలను గుర్తించాలని, ఆధార్ కార్డు యొక్క ప్రాముఖ్యత, నమోదుపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓబన్న పాలెం గ్రామ సర్పంచి పోలినేని వెంకటేశ్వర్లు, అడ్వకేట్ అట్లూరి రాఘవులు గ్రామస్తులు పోలినేని వెంకట్రావు, కట్టా ఆంజనేయులు, అఖిల్ సాయి, పోలినేని నాగయ్య, ఉప్పుటూరు వెంకట్రావు, కాపులూరి అంకమ్మ, వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సివిఎన్ రీడింగ్ రూమ్, క్లబ్, ఆస్టర్ రమేష్ నల్లూరి సూపర్ స్పెషాలిటీ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సివిఎన్ రీడింగ్ రూమ్, క్లబ్‌లో నిర్వహించిన వైద్య శిబిరంలో 200 మంది రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో డాక్టర్ శివకృష్ణ నువ్వుల, డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ జహంగీర్ సుల్తాన్, డాక్టర్ స్నేహ ప్రియ నల్లూరి, డాక్టర్ శ్రీ చరణ్ చాగంటిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్వాసకోశ వైద్యులు డాక్టర్ జహంగీర్ సుల్తాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కోవిడ్ వేరియంట్ ప్రమాదకరమైనది కాదన్నారు. శానిటేషన్, మాస్కులు తప్పనిసరిగా ధరించి జాగ్రత్తగా ఉండాలని కోరారు. సివిఎన్ రీడింగ్ రూమ్, క్లబ్ అధ్యక్షుడు ఈదుపల్లి గుర్నాధరావు మాట్లాడుతూ క్లబ్ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులోనూ క్రమం తప్పకుండా వైద్యశిబిరాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కోడూరి రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు ఆర్.నితిన్ రాజారెడ్డి, కోశాధికారి ఆరిగ హరప్రతాప్, సంయుక్త కార్యదర్శి తోట సాయి నవీన్, కార్యవర్గ సభ్యులు కరేటి కిరణ్ బాబు, చక్కా రామకృష్ణారావు, జల్లిపల్లి పూర్ణచంద్రరావు, క్లబ్ మేనేజర్ బి.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్యలంక బీచ్‌లో సందడి చేస్తున్న పర్యాటకులు

'సూర్యలంక'లో పర్యటకుల సందడి

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలోని సూర్యలంక బీచ్‌లో సముద్రస్నానాలకు ఆదివారం అధిక సంఖ్యలో విచ్చేసిన పర్యాటకులతో బీచ్‌లో సందడి నెలకొంది. చిన్నారులు కేరింతలు, ఆటలతో సందడి చేశారు. సముద్రపు అలలు, కనువిందు చేసే కెరటాలు, సముద్ర తీరంలో ఆహ్లాదకరమైన వాతావరణం, చూడ ముచ్చటైన కమనీయ దృశ్యాల సమాహారంతో సూర్యలంక తీరం ఎంతో ముచ్చట గొలిపేలా ఉందని, ఇక్కడ మరిన్ని సదుపాయాలు కల్పిస్తే గోవా కంటే అందమైన పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని పలువురు పర్యాటకులు పేర్కొన్నారు. పర్యాటకులతో ప్రతినిత్యం సందడి చేసే అవకాశాలు ఉన్నాయని సుదూర ప్రాంతాల నుండి సూర్యలంకకు వచ్చే పర్యాటకులు కోరుతున్నారు.



దాతలను సత్కరిస్తున్న రోటరీ ప్రతినిధులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్రాంతి సైకిల్ ట్రేడర్స్ రంగారావు సౌజన్యంతో తండ్రి పాటిబండ్ల వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం సింగరకొండ శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కోశాధికారి మలాది శ్రీనివాసరావు, అద్దంకి లేవి ప్రసాద్, బాచిన పూర్ణ చంద్రరావు, అలహరి హరిప్రసాద్, పసుపులేటి ఆంజనేయులు, సందిరెడ్డి శ్రీనివాసరావు, రంగారావు దంపతులు పాల్గొన్నారు. అన్నదానం చేసిన రంగారావు దంపతులను రోటరీ ప్రతినిధులు సత్కరించారు.



మేజర్ రోశయ్యను సత్కరిస్తున్న ఎన్‌సిసి అధికారులు

క్రమశిక్షణకు మరోపేరు ఎన్‌సిసి

ప్రజాశక్తి - చీరాల

దేశభక్తి, క్రమశిక్షణకు మరో పేరు ఎన్‌సిసి అని ఎబిసి సర్టిఫికెట్లు పొందిన క్యాడెట్స్‌కు ఉద్యోగ అవకాశాలు ఎక్కువుగా ఉంటాయని ఎన్‌సిసి విశ్రాంత అధికారి మేజర్ తోట రోశయ్య అన్నారు. స్థానిక చీరాల ఇంజనీరింగ్ కళాశాల్లో జరుగుచున్న క్యాంప్ సిఎటిసి ఐవి, ఎన్‌సిసి క్యాంపులో భాగంగా క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్ ఎన్ఎస్ పరమార్ ఆధ్వర్యంలో ఎన్‌సిసి విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ మేజర్ తోట రోశయ్య మాట్లాడుతూ ఎన్‌సిసి దేశభక్తి, క్రమశిక్షణ, శారీరక, మానసిక, అభివృద్ధి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువు ఎంతో ప్రధానమైనదని అన్నారు. ఎంతోమంది పేద కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఏదిగారని అన్నారు. కార్యక్రమంలో సుబేధార్ మేజర్ నజీర్ అహమోద్, క్యాంపు అడ్జడెంట్ మేజర్ రాజు, సుబేధార్ ముకేష్, అవతార్ సింగ్, భమ్ బిహెచ్ఎం రమేష్, హావల్దార్ దీపక్, వీరేష్, ఎఎన్ఓఎస్ పి సురేష్, టి వెంకటేశ్వర్లు, హరీష్, ఫాతిమా, దివ్య పాల్గొన్నారు.

మూడేళ్లుగా ధరల్లేక మిర్చి రైతు కంట కన్నీరు

- తెగుళ్లు, నల్లితో తగ్గిన సాగు
- గిట్టుబాటు కాని మిర్చి ధరలు
- గిడ్డంగులలోనే కొత్త, పాత పంట నిల్వలు
- తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలోనూ మిర్చి రైతు పరిస్థితి అధ్వానం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మిర్చి సాగు చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. గత రెండేళ్లుగా మిర్చి రైతులు పంట అమ్ముకోలేక, నిల్వ ఉంచుకుని పెట్టుబడులకు వడ్డీలు కట్టలేక అల్లాడిపోతున్నారు. నల్లబర్లి రైతులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తే మిరప సాగు చేసిన రైతుల పరిస్థితి కూడా అంతకంటే దారుణంగా ఉంది. గత ఐదారేళ్లుగా మిర్చి సాగు చేసిన రైతుల పరిస్థితి ఆవేదన కలిగిస్తుంది. మూడేళ్ల నుంచి ప్రతియేట పెట్టుబడులు, కోతకూలి ఖర్చులు పెరుగుతూ ఉన్నాయి. అదే సమయంలో తెగుళ్లు, నల్లి తోపాటు వర్షబావ పరిస్థితిలు, పకృతి వైపరీత్యాలు వెంటాడుతూ ఉన్నాయి. తగ్గిన ధరలతో మిర్చి సాగు చేసిన రైతు విల విలల్లాడుతున్నారు. మిర్చి రైతులకు కన్నీరే కారుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక వలస పోయి మిర్చి సాగు చేసిన రైతుల పరిస్థితీ ఇలానే ఉంది. గతంలో ఉద్యానవన శాఖ ద్వారా మిరప పంటను ప్రోత్సహించిన ప్రభుత్వాలు ప్రస్తుతం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నాయి. మిర్చి కొనుగోలు విషయంలో రైతులను ప్రభుత్వాలు గాలికి వదిలేశాయి. గతంలో మిర్చి ధరల తగ్గినప్పుడు మార్క్ఫెడ్, నాఫెడ్‌లను రంగంలోకి దింపి ప్రభుత్వమే కొనుగోలు చేయించేది. కొన్న మిర్చిని నిల్వ చేసి లాభాలకు అమ్మిన సంఘటనలు ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వం కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కానీ ఆ దిశగా అడుగులు వేయటం లేదు. మూడు నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు మిర్చి రైతుల కోసం మార్కెట్ కన్వర్షన్ స్కీం కింద క్వింటాలు రూ.11400, కొనుగోలు చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర వ్యవసాయ మంత్రితో మాట్లాడి సిద్ధం చేశామని చెప్పారు. ప్రస్తుతం ఆదిశగా కొనుగోలు విషయంలో అడుగులు పడలేదు. ఇప్పుడు వ్యాపారులు ధరలు మరింత దిగజార్చి అడుగుతున్నారు. రకాన్ని బట్టి క్వింటా రూ.వేల నుండి రూ.12వేలకు మించి కొనే పరిస్థితి కనిపించడం లేదు. గతేడాది ఏసీలలో నిల్వ ఉన్న మిరపకాయలను క్వింటాలు రూ.7వేల నుండి రూ.8వేలకు మించి కొనుగోలు చేయడం లేదు.

తెగుళ్లు నల్లి దెబ్బతో తగ్గిన మిర్చి సాగు

గతంతో పోలిస్తే ఈ ఏడాది మిరప సాగు ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో సగానికి సగంపైన తగ్గిపోయింది. బాపట్ల జిల్లాలో పర్చూరు, పత్తిపాడు, అద్దంకి నియోజకవర్గాల్లో 15వేల ఎకరాల్లో మిరప సాగైనట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ ప్రాంతంలో 2022, 2023లో 35వేల హెక్టార్ల పైగా మిర్చి సాగు చేశారు. 2022 నుంచి 2024వరకు నూతనంగా మిరప పంటకు ఎర్రనల్లి, నల్లనల్లి దెబ్బ ఎక్కువైంది. దీంతో అనేక రకాల నూతన మందులు మార్కెట్లోకి వచ్చాయి. వాటిని తయారు చేసిన కంపెనీలు అమ్మే డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు అధిక ధరలకు అమ్మి బ్లాక్లో కూడా అమ్మి లబ్ధి పొందారు తప్ప రైతులకు మాత్రం ప్రయోజనం చేకూరలేదు. నల్లి నివారణకు రైతులు అత్యధిక పెట్టుబడులు పెట్టి ఎకరాకు రూ.40వేల నుంచి రూ.80వేల వరకు పురుగు మందులు, నల్లి మందులు, తెగుళ్ల మందులు పిచికారి చేసిన



ఎసి వద్ద నిల్వఉన్న మిరపకాయలు

సందర్భాలు ఉన్నాయి. కానీ రైతులు నల్లి నివారణ చేయలేకపోయారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు నల్లి విషయంలో చేతులెత్తేశారు. దీంతో మిరప సాగు క్రమ క్రమంగా తగ్గుతూ వచ్చింది.

ఎకరాకు రూ.2.50లక్షలపైగా పెట్టుబడి

మిరప పంట సాగు చేసే విత్తన రకం కొనుగోలు నుంచి పెట్టుబడి అత్యధికంగానే ఉంటుంది. సగటున ఎకరాకు రూ.30 వేల కౌలు, హైబ్రిడ్ వెరైటీ విత్తనాలు, నాటుకూలి ఎకరాకు రూ.20వేలు, వ్యవసాయం కింద రూ.10వేలు, ఎరువులు రూ.12వేలు, పురుగు మందులు, తెగుళ్ళ, నల్లి నివారణ మందులు ఎకరాలకు రూ.60 వేల నుంచి రూ.70 వేలు, నీటి తడులకు రూ.10వేలు, దిగుబడి వచ్చిన దానిని బట్టి మిర్చి కోతకూలి ఎకరాకు రూ.60వేల నుంచి రూ.70 వేలు, బస్తాలు, బస్తాలకు తొక్కినందుకు బాడుగ కలిపి రూ.7వేలు, కలుపు తీతకు ఎకరాకు రూ.10వేలు, అన్నీ కలుపుకొని పంట దిగుబడిని బట్టి రూ.2లక్షల వరకు పెట్టుబడి అవుతుంది.

ధరలు చూసి మిర్చి సాగుకు రైతుల ఆసక్తి

2022 –23లో మిర్చి బ్యాడిగ రకం క్వింటాలు రూ.22వేల నుంచి రూ.30వేల వరకు బాడిగ రకాన్ని బట్టి ధరలు పలికాయి. సాధారణ రకాలు క్వింటాలు రూ.15వేల నుంచి రూ.20వేల వరకు కాయ బట్టి ధరలు పలికాయి. దీంతో రైతులు ఎక్కువగా మిర్చి సాగు వైపు వెళ్లారు. పెరిగిన మిరపకాయల ధరలు చూసి కనీసం ఎగరాకు 15 నుంచి 21 క్వింటాలు దిగుబడి వచ్చిన పెట్టిన పెట్టుబడులు పోను ఎంతో కొంత లాభం ఉంటుందన్న ఆశతో ఎక్కువ మంది మిరప సాగు వైపు వెళ్లారు. కానీ ఏటేటా పెట్టుబడులు పెరుగుతూ ఎర్రనల్లి, నల్లనల్లి తీవ్రత పెరుగుతూ మరోవైపు ప్రకృతి వైపరీత్యాలతో మిరప దెబ్బ తినటం, ధరలు దిగజారటంతో రైతులు పూర్తిగా నష్టపోయారు. మిరప సాగు చేసిన రైతులు కంట కన్నీరే మిగిలింది. పొగాకు సాగు చేసిన రైతుల పరిస్థితి కన్నా మిరప రైతుల పరిస్థితి అధ్వానంగా ఉంది. ఎకరాకు సగటున 15క్వింటాలు పండిన ప్రస్తుత ధరతో పోల్చుకుంటే సగటున పది క్వింటాళ్ల దిగుబడి మించలేదు. ప్రస్తుతం క్వింటాలు రూ.10వేల నుంచి రూ.12వేలలోపే రకాన్ని బట్టి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఎకరాకు రూ.1.20లక్షలకు మించి అమ్మకం వచ్చే పరిస్థితి లేదు. రైతులు ఎకరాకు 10కింటలైనవారు రూ.1.30లక్షలు నష్టపోతున్నారు. అయితే అక్కడక్కడ కొంతమంది రైతులకు పెట్టుబడి రూ.3లక్షలపైన ఎకరాకు పెట్టిన వారికి 20 నుంచి 25 క్వింటాల దిగుబడి వచ్చింది. అయితే వారికి పెట్టుబడి ఇంకా అధికం. వారికి కూడా నష్టమే కాని లాభం లేదు.

ప్రయోజనం లేని మార్కెట్ కన్వెన్షన్ ధర

మూడు నెలల క్రితం మిర్చి రైతులు ధరలు పతనమయ్యాయని, గొడవలు చేయగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మార్కెట్ కన్వెన్షన్ పథకం కింద క్వింటా రూ.11500 కొనుగోలు చేస్తామని ప్రకటించారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి ప్రకటించారు. ప్రకటించటం బాగానే ఉన్నప్పటికీ రైతులకు పెద్ద ప్రయోజనం చేకూర్చలేదు. ఈ ధరకు కొనుగోలు చేయటానికి ప్రభుత్వం 10రకాల ఆంక్షలు పెట్టింది. ఒకటవ రకం, 2వ రకం కోత కాయలు నాణ్యమైనవి మాత్రమే ఆ ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ ఆంక్షలతో మిర్చి రైతు తన పంట తీసుకెళ్లిన ఆ ఆంక్షలతో అమ్ముకోలేని పరిస్థితి. అప్పట్లో వారు చెప్పిన కొనుగోలు చేసే రకం మిరపకాయలు క్వింటాలు రూ.13వేల నుండి రూ.14వేల వరకు ఒకటవ, 2వ రకం ధరలు పలికాయి. ప్రభుత్వం ధర ప్రకటించిన తర్వాత వ్యాపారులు వాటి ధర కోత కోశారు. అయితే ప్రస్తుతం క్వింటా కొన్ని సాధారణ రకాలు రూ.9వేలు నుండి రూ.10వేలు పలుకుతున్నాయి. ప్రస్తుతం ఆ పథకం అటకెక్కింది. ప్రభుత్వం మార్క్‌ఫెడ్, నాఫెడ్‌ను రంగంలోకి దింపి క్వింటా రూ.18వేల లెక్క కొనుగోలు చేస్తే కానీ ధర గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదు. అదీ రైతుకు లాభం ఉండదు. ఎంతో కొంత నష్టమే వస్తుంది. నష్టం తీవ్రత తగ్గుతుంది.

గిడ్డంగుల్లో పేరుకుపోయిన మిర్చి నిల్వలు

కొత్త, పాత మిరప నిలవలు ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని శీతల గిడ్డంగుల్లో నిల్వలు పేరుకుపోయాయి. కొత్త కాయలతో పాటు పాత కాయలకు కూడా ధరలు లేక అమ్మితే నష్టం వస్తుందని రైతులు నిల్వ ఉంచారు. 2022–23లో నిల్వ ఉంచిన మిరపకాయలైతే రంగు మారి వాటిని గుల్లగా మారాయి. అవి కొనుగోలు చేయటానికి వ్యాపారులు ముందుకు రావడం లేదు. ఇక్కడి కాయలకు తోడు కర్ణాటకలోని రాయచూర్, బళ్ళారి, షాపూర్ తదితర ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన మిర్చి కూడా ధరలు లేకపోవడంతో ఇక్కడ ఎసిలకు తరలించి నిల్వ చేశారు. క్వింటా రూ.30వేలు పలికిన బాడిగ రకం కాయల ధర ప్రస్తుతం రూ.7 నుంచి రూ.9వేలకే పాత వాటిని అడుగుతున్నారు. దీంతో నిల్వ ఉంచిన రైతులు వాటిపై తీసుకున్న రుణం వడ్డీ కట్టలేక వదిలేశారు. అమ్మినా నష్టమే వస్తుందని, అవి అద్దెకు తెచ్చిన వడ్డీకి సరిపోవని వదిలేశారు. మిరపకాయల బాండుపై వడ్డీకి సొమ్ము ఇచ్చిన వ్యాపారులు, ఫైనాన్సర్లతోపాటు ఎసి యజమానులు ఈ పరిస్థితి రావడంతో నష్టపోయారు. నల్లపర్లీ పొగాకు రైతులతో పాటు ఆర్థికంగా పూర్తిగా చితికి అప్పుల పాలైన మిర్చి రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని మిర్చి రైతులు, పొగాకు రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

పిడుగు పాటుకు పొగాకు మండెలు దగ్ధం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలో పొగాకు రైతుల పరిస్థితి మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా తయారైంది. మే నెలలో కురుస్తున్న అకాల వర్షాలకు పొగాకు మండెలు తడవకుండా కాపాడుకోవడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారు. మబ్బులు పట్టాయంటే ఉరుకులు, పరుగులు తీయాల్సిన పరిస్థితి. ఇళ్ళ ముందు, కొట్టల్లో మండెలు వేసి ఉంచిన పొగాకును కొనేవాళ్లు లేక, సరైన ధరలు లభించక పొగాకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పొగాకు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా శనివారం అర్ధరాత్రి ఉరుములు, మెరుపులు పిడుగు లతో కూడిన వర్షం పడింది. దేవరపల్లిలో పిడుగు పడి పొగాకు మండెలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. గ్రామానికి చెందిన తోకల శివ నాగేశ్వరరావు, సుబ్బా రావుకు చెందిన పొగాకు పిడుగుపాటుకు పూర్తిగా దగ్ధం కాగా రూ.3.50 లక్షలపైగా ఆస్తి నష్టం జరిగింది. పొగాకు మండేలు ఉన్న కొట్టం మీద పిడుగు పడి మంటలు అంటుకొని 20 క్వింటాళ్ల పొగాకు దగ్ధమైంది. గ్రామంలోని చుట్టు



పొగాకు మండెలు, ఆర్పుతున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది

పక్కల వారు మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేశారు. ఈలోగా సమాచారం అందుకున్న శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు కలెక్టర్, అధికారులను అప్రమత్తం చేశారు. చిలకలూరిపేట, చీరాల నుండి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలు వ్యాప్తి చెందకుండా అదుపులోకి తీసుకొచ్చారు. కొట్టంలో ఉన్న తోకల సుబ్బారావు చెందిన 40 బేళ్ల పొగాకు కూడా పూర్తిగా కాలిపోయింది. ఇరువురు రైతులు లబోదిబో మన్నారు. అసలే అమ్మకాలు లేక మానసికంగా కృంగిపోతున్న రైతులకు ఈ పిడుగుపాటు వల్ల తీవ్ర నష్టానికి గురై తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.



బహుమతులు ప్రధానం చేస్తున్న పాస్టర్ బాబూరావు

బహుమతులు అందజేత

ప్రజాశక్తి - వేమూరు

చిన్న వయసు నుండే దేవుని గురించి తెలుసుకోవటం ద్వారా మంచి చెడుల పట్ల అవగాహన కలుగుతుందని పాస్టర్ బి బాబురావు తెలిపారు. స్థానిక సాల్వేషన్ ఆర్మీ చర్చిలో ఈనెల 19 నుంచి ప్రారంభమైన విబిఎస్ శిక్షణా తరగతులు ఆదివారంతో ముగిశాయి. వారం రోజులు పాటు జరిగిన శిక్షణా తరగతుల్లో 230 మంది విద్యార్థులు హాజరు కాగా పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లతోపాటు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విబిఎస్ ప్రోగ్రాం డైరెక్టర్ దుప్పలపూడి జ్యోతి బాబు, సాల్వేషన్ ఆర్మీ యూత్ సభ్యులు, గృహ సమితి మహిళలు పాల్గొన్నారు.

ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన

• పరీక్షకు హాజరైన 102 మంది ఉత్తీర్ణత • మోంట్ ఫోర్ట్ హైస్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి - రేపల్లె

ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్య కరమైన విద్య అందిస్తున్నట్లు మోంట్‌ఫోర్ట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ కిరణ్‌కుమార్ అన్నారు. ప్రణాళికాబద్ధమైన ఒత్తిడిలేని విద్యావిధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. పట్టణంలోని మోంట్ ఫోర్ట్ హై స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో విజయ దుందుభి మోగించినట్లు తెలిపారు. పరీక్షకు హాజరైన 102 మంది మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యారని చెప్పారు. హాజరైన వారిలో 53 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారని తెలిపారు. 584 మార్కులతో టి నవ్య శ్రీ ప్రథమ స్థానం, 581 మార్కులతో ఆర్ కుశల్ కుమార్ 2వ స్థానం, 580 మార్కులతో కె తన్మయిశ్రీ 3వ స్థానం, 579 మార్కులతో ఎస్‌డి ఉస్మాన్, టి ఉషశ్రీ 4వ స్థానం, 578 మార్కులతో బి హాసిని, కె అభినవ్ 5వ స్థానం సాధించారని అన్నారు. పాఠశాల విశిష్టత గురించి ఆయన మాటల్లోనే.. పట్టణంలోని మోంట్ ఫోర్ట్ హైస్కూల్ విద్యాలో విశేష సేవలందించడం ప్రత్యేకత అన్నారు.


మోంట్‌ఫోర్ట్ స్కూలు పరిపాలన భవనం


ప్రస్తుతం 1500 మంది విద్యార్థులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. మెరుగైన విద్య అందించడమే కాకుండా మానసికంగా, శారీరకంగా పిల్లల్ని బలోపేతం చేయటమే లక్ష్మన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు సైతం తమ స్కూల్లో ఫీజులు అందుబాటులో ఉంటాయని అన్నారు. 2025- 26 సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుచున్నాయని తెలిపారు. రేపల్లె తీర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ విద్యార్థులు మార్కులు సాధించడంలో కష్టంతో బాటు ఇష్టాన్ని క్రమేపీ పెంచుకుంటున్నారని అన్నారు. తద్వారానే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నామని అన్నారు. ప్రతి విజయాన్ని నిలుపుకునేందుకు తాము, తమ ఉపాధ్యాయ బృందం పడే కష్టం ఎక్కువగానే ఉంటుందని చెప్పారు. హైస్కూల్ చదువులు పూర్తి చేసిన ప్రతి విద్యార్థి తమ కాళ్ల మీద తాము నిలబడేలా విద్యా విధానం ఉండాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి కోడింగ్ స్కిల్స్ అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. తెలుగు, ఇంగ్లీషు, హిందీ బాషల్లాగే నిజజీవితంలో కోడింగ్ పాత్ర అత్యంత కీలకంగా మారిందని అన్నారు. 10వ తరగతి ఫలితాల్లో నాలుగు దశాబ్దాలుగా నూరు శాతం ఫలితాల సాధనతోపాటు కుల, మతాలు, పేద, ధనిక తేడా లేకుండా చిన్నారులందరినీ అక్కున చేర్చుకొన్న మోంట్ ఫోర్ట్ హైస్కూల్ తల్లిదండ్రుల హృదయాల్లో తమకంటూ ఒక స్థానాన్ని నిలుపుకుందని అన్నారు. వెనకబడిన విద్యార్థులకు వ్యక్తిగత శ్రద్ధతో బోధిస్తూ నైపుణ్యతను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థులు, అందుకు కృషిచేసిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకం వుంచి సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

తక్కువ ఫీజులతో మెరుగైన చదువులు

రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ కుర్ర అవర్ణ

ప్రజాశక్తి - రేపల్లె

విద్యా రంగంలో 4దశాబ్దాల అనుభవం కలిగి ఉపాధ్యాయులు, వందలాది మంది విద్యార్థులు, మెరుగైన విద్యా ప్రమాణాలతో రామకష్ణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పట్టణంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకుంది. పాఠశాల కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ కుర్రా మహేష్, కరస్పాండెంట్ కుర్ర అవర్ణ పర్యవేక్షణలో సంస్కృతి, సాంప్రదాయాలు ఆచరించేలా విద్యార్థులను ప్రోత్సహించి క్రమశిక్షణతో కూడిన విద్య అందించి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. 10వ తరగతి పరీక్షలకు హాజరైన 84 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 34 మందికి 500పైగా మార్కులు సాధించారు. వీరిలో 20 మంది 550పైగా మార్కులు సాధించారు. ఇదే పాఠశాల్లో చదువుకున్న గండి దివ్య 590 మార్కులు సంపాదించి ప్రథమ స్థానంలో నిలిచారు. బెనర్జీ శివ సాయిరాం 586 మార్కులతో 2వ స్థానం, అమృత స్వాతి 582 మార్కులతో 3వ స్థానం, మేఘన, సిరి కమల 581 మార్కులతో 4వ స్థానం, సాయి కీర్తన, జోహియాశ్రీ 580 మార్కులతో 5వ స్థానం కైవసం చేసుకున్నారు.


రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్

సామాన్య అట్టడుగు పేద వర్గాల విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తమ ప్రతిభ సాధించారు. స్కూల్ కరస్పాండెంట్ కుర్ర అవర్ణ మాట్లాడుతూ తమ పాఠశాల్లో ఎల్‌కెజీ నుంచి 10వ తరగతి వరకు వెయ్యి మంది విద్యార్థులు ఉంటారని, విశాలమైన ప్రాంగణంలో సుశిక్షితులైన ఉపాధ్యాయ సిబ్బంది అన్ని సబ్జెక్టుల్లో ఉత్తమ విద్యాబోధన అందిస్తారని తెలిపారు. అందరూ ఒక్కటే అనే భావన కలిగేలా విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, సిబ్బంది సైతం ఏకరూప దుస్తులు ధరిస్తారని తెలిపారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా పాఠశాల ప్రవేశ ద్వారం నుంచి అడుగడుగున ఆసక్తికర సూక్తులు ఆకట్టుకుంటాయి. చుట్టుపక్కల 20 గ్రామాల విద్యార్థుల రాకపోకలకు వీలుగా 8 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరో రెండు బస్సులు నడిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భద్రత పరంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా స్కూలు ప్రాంగణంలో 20 సీసీటీవీ కెమెరాలు అమర్చినట్లు తెలిపారు. విద్యార్థుల శారీరక దృఢత్వం, ప్రతిభను వెలికితీసేలా క్రీడలకు ప్రత్యేకంగా సమయం కేటాయిస్తామని తెలిపారు. ఏకాగ్రత, శారీరక, మానసిక శ్రేయస్సు కోసం రోజూవారీ యోగాభ్యాసం తమ ప్రత్యేకతని తెలిపారు. ఇక్కడ తర్ఫీదు పొందిన పిల్లలు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపుతున్నట్లు తెలిపారు. తీర ప్రాంతంలో అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీనివాసరావుకు దేవస్థానం బాధ్యతలు

ప్రజాశక్తి - వేటపాలెం


పోతిని శ్రీనివాసరావు


స్థానిక దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రఖ్యాతిగాంచిన శ్రీ కనక నాగవరపమ్మ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోతిని శ్రీనివాసరావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. చీరాల మండలంలోని ఈపురు పాలెంలో వేంచేసి యున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం పరిపాలన సౌలభ్యం కొరకు అదనపు బాధ్యతలు ఆదివారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు తనపై ఉంచిన అదపు బాధ్యతను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తానని తెలిపారు. దేవాలయాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు తన పరిధిలో కృషి చేస్తానని చెప్పారు. భక్తులు, దాతలు దేవాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ పాటికే దేవాలయల పరిధిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.

పొన్నపల్లి తిరుణాళ్లలో ఉద్రిక్తత

• డిజె అనుమతి ఇవ్వాలని గ్రామస్థుల ఆందోళన • మద్దతుగా వైసిపి ఇన్చార్జులు డాక్టర్ గణేష్, వరికూటి అశోక్ బాబు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని పొన్నపల్లి గ్రామ దేవత శ్రీ కారుమరమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రెండు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. పోలీసులు డీజే మైకులకు అనుమతి ఇవ్వకపోవడంతో గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. అన్ని గ్రామాల్లో మాదిరిగానే తమ గ్రామంలో డిజె అనుమతి ఎందుకు ఇవ్వరని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గ్రామంలో అధిక సంఖ్యలో వైసీపీ మద్దతుదారులు ఉండగా గ్రామం మొత్తం వైసిపి జెండాలు కట్టారు. గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంటుందని డిజె అనుమతి ఇవ్వడం కుదరదని పోలీసులు తెలపారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం ఏర్పడేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. వివాదాలకు వెళ్లవద్దని చెప్పారు. దీంతో గ్రామస్తులు ఆందోళన కొనసాగించారు. పరిమితంగా మైకులు ఏర్పాటు చేయాలని, కోలాటం వరకు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు అనుమతి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. రేపల్లె డిఎస్పి ఆవల శ్రీనివాసరావు, రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, పట్టణ సీఐ మల్లికార్జునరావు, చెరుకుపల్లి ఎస్ఐ అనిల్ కుమార్, అధిక సంఖ్య పోలీసులు పాల్గొన్నారు.


పొన్నపల్లి తిరుణాలలో డాక్టర్ గణేష్, వరికూటి అశోక్‌బాబు


సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - వేమూరు

నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 19 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసమైన బిల్లులను శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు సిఫార్సు మేరకు సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రు.7,98,613 విలువైన చెక్కులను 19మంది లబ్దిదారుల కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో ఆదివారం అందజేశారు.


వార్షికోత్సవ బ్యానర్ విడుదల చేస్తున్న నిర్వాహకులు

నేడు ప్రథమాంధ్ర మహాసభ వార్షికోత్సవం

ప్రజాశక్తి - బాపట్ల

చారిత్రాత్మక 1913 బాపట్ల ప్రథమాంధ్ర తెలుగు మహాసభ 112వ వార్షికోత్సవం బాపట్లలో సోమవారం నిర్వహిస్తున్నట్లు వర్షకోత్సవ కన్వీనర్ పిసి సాయిబాబు తెలిపారు. వార్షికోత్సవ ఏర్పాట్లపై ఆదివారం పట్టణంలో సమావేశం నిర్వహించారు. 1913లో మే 26న బాపట్ల టౌన్ హాలులో 112 ఏళ్ల క్రితం జరిగిన ప్రథమాంధ్ర మహాసభ వార్షికోత్సవ వేడుకలను టౌన్ హాలు తెలుగు తల్లి విగ్రహం వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కో కన్వీనర్ కోట వెంకటేశ్వరరెడ్డి, కాగిత శ్రీహరిరావు, జివి సుబ్రహ్మణ్యం, వీరభద్రరావు, వెంకట్రావు, సుబ్బారావు పాల్గొన్నారు.


గ్రంథాలయంలో క్యారమ్స్ ఆడుతున్న విద్యార్థులు

నేతల చరిత్ర విద్యార్థులకు ఆదర్శం

ప్రజాశక్తి - చీరాల

దేశ జాతీయ నాయకుల జీవిత చరిత్రలు విద్యార్థుల సత్ప్రవర్తనతో కూడిన ఎదుగుదలకు దోహదపడతాయని గ్రంథ పాలకురాలు ధనమ్మ అన్నారు. గ్రంథాలయ వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులకు ముందుగా నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, విజ్ఞానదాయకమైన పుస్తకాలు చదివించి వారి చేత కథ చెప్పించారు. రూపాదేవి టీచర్ మ్యూజిక్ శిక్షణ ఇచ్చారు. అనంతరం పిల్లల్లో దాగివున్న సృజనాత్మక శక్తి వెలికి తీసేక్రమంలో క్యారమ్స్, ఇతర ఆటలు ఆడించారు.

జాన్‌వెస్లీ ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - బాపట్ల


జాన్ వెస్లీ (ఫైల్)

రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు, రన్‌ఫర్ జీసస్ కమిటీ కన్వీనర్, సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ గూడపాటి జాన్ వెస్లీ (59) శనివారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. వెస్లీ ఆకస్మిక మృతి పట్ల ఎల్ఐసి ఏజెంట్లు, ఎల్ఐసి కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలో విజయలక్ష్మి పురంలో ఆయన స్వగృహం నుండి సోమవారం అంతిమ యాత్ర జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. పట్టణంలో చెగల రాయుడు తోట స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తారని తెలిపారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-సంతనూతలపాడు : సంతనూతలపాడు హైస్కూల్‌లో 2000-2001 సంవత్సరంలో 10 తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపై చేసి అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సరదాగా గడిపారు. ముంబై, హైదరాబాద్ తదితర కేంద్రాల నుంచి తరలివచ్చారు. ఈ సందర్భంగా అప్పట్లో తమకు విద్య నేర్పిన గురువులు బసవయ్య, కోటిలింగం, పోలయ్య, ఓబుల్‌రెడ్డి, నరసింహారెడ్డి, బంగారుకొండ, ప్రసాదరావు, కొండయ్య, నాగేశ్వరరావును సత్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టి. శ్రీలత, డి.ప్రకాశం, ఎం.కృష్ణ, డి. నరసింహారావు, ఎన్.వెంకటేశ్వర్లు, పి. రమణయ్య, బి.నాగార్జున, ఎస్.సాలుబాబు, జి.భాను, పి.రమేష్, కె.సుధాకర్, వి. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా : ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, దాని ప్రభావంతో ఈనెల 26 నుంచి 29 వరకూ కోస్తాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అప్పడీడనం ప్రభావంతో తీర ప్రాంతాలలో 40 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవ కాశం ఉందన్నారు. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

మృతదేహాలను బంధువులకు అప్పగించక పోవడం దారుణం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా : నారాయణపూర్ ఎన్‌కౌంటర్లో మరణించిన ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన వారి మతదేహాలను బంధువులకు ఇవ్వకుండా అడ్డుకోవడం శోచనీయమని, తక్షణమే మతదేహాలను అప్పజెప్పాలని అమరుల బంధు మిత్రుల సంఘ నేతలు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వ విధానాలను అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. రాష్టం లోని కూటమి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం శవాలపై రాజకీయాలు చేయకుండా తక్షణమే మతదేహాలను కుటుంబ సభ్యులకు ఇవ్వాలని కోరారు. ఎన్‌కౌంటర్లో మతి చెందిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన నంబాల కేశవరావు, సజ్జ నాగేశ్వరరావు, విజయలక్ష్మి, సంగీత, వివేక్ మతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. మృతదేహాలు అప్పగించేలా రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని చేనేత జన సమాఖ్య నేత మాచర్ల మోహన్ రావు,పిడిఎం రాష్ట్ర కార్యదర్శి కె.వెంకటేష్, అమరుల బంధు మిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి.అంజమ్మ, బీసీ ఫెడరేషన్ నాయకులు వెంకటేశ్వర్లు, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి వీరాంజనేయులు డిమాండ్ చేశారు.

'ప్రజా సమస్యల పరిష్కార వెబ్‌సైట్'

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు, ప్రతి రెవెన్యూ కార్యాల యాలు,రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్ లైన్ ద్వారాఅర్జీలు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ ద్వారా తమ అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. అలాగే వారి అర్జీల నమోదు, అర్జీల స్థితికి సంబంధించిన సమాచారం ఏమైనా తెలుసుకోవాలనుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి నేరుగా కాల్ చేయవచ్చున్నారు.

మోడీ విధానాలను ప్రతిఘటించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జివి.కొండారెడ్డి
- అలరించిన కోలాటం



కోలాటం ప్రదర్శిస్తున్న యువతీ,యువకులు

ప్రజాశక్తి-కొండపి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలు అనుసరిస్తుందని, దాన్ని సమరశీల ఉద్యమాలతో ప్రతిఘటించాలచి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జివి.కొండారెడ్డి తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వారోత్సవాలలో భాగంగా పెరిదేపి గ్రామంలో కోలాటం, కళారూపాలు శనివారం రాత్రి ప్రదర్శించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ సుందరయ్య త్యాగపూరితమైన, ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారన్నారు. 75 ఏళ్ల క్రితమే ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి సాగునీటి రంగం, పరిపాలనా రంగంలో ఎలాంటి పద్ధతులు అనుసరించాలో సుందరయ్య చెప్పారన్నారు. మోడీ ప్రభుత్వం తెస్తున్న జాతీయ నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం ద్వారా వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. కరోనా కాలంలో లాక్ డౌన్ సందర్భంగా ప్రజలుబయటకు రాలేని పరిస్థితుల్లో పార్లమెంట్లో అప్రజా స్వామీకంగా మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని 13 నెలలకు పైగా ఢిల్లీ నడిబొడ్డున రైతులు చారిత్రాత్మకమైన పోరాటం నిర్వహించినట్లు తెలిపారు. ఆ పోరాటం ధాటికి మోడీ ప్రభుత్వం తలొగ్గి ప్రజా వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక ఆ హామీ విస్మరించి దొడ్డిదారిలో అదే చట్టాలను కొత్త పద్ధతుల్లో అమలు చేయటానికి పూనుకుందన్నారు. వ్యవసాయ రంగం, పంటల విధానం, ఎగుమతి దిగుమతుల నిర్ణయాలు మన చేతుల్లో లేకుండా అమెరికా అధ్యక్షుడి చేతిలోకి వెళ్ళటం అత్యంత అవమానకరమన్నారు. ఇది మన సార్వభౌమత్వానికి



మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

సవాల్ అని పేర్కొన్నారు. ఎలాంటి సుంకాలు లేకుండా అమెరికా ఉత్పత్తులను భారతదేశంలోకి డంపు చేసేలా ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలను మోడీ ప్రశ్నించక పోవడం అవమానకరమని తెలిపారు. అమెరికాలో ఓ రైతు కుటుంబం పంట ఉత్పత్తికి వంద రూపాయలు ఖర్చు పెడితే ఆ ప్రభుత్వం రూ.50 రూపాయలు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. ఇండియాలో కేవలం మూడు రూపాయలు మాత్రమే ఇస్తున్నట్లు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ మరుగున పడిపోతున్న జానపద కళలను ప్రజానాట్యమండలి కళాకారులు, కమ్యూనిస్టులు కాపాడు తున్నట్లు తెలిపారు. గ్రామస్తులంతా ఒకచోటకు చేరి కళలను తిలకించే సంస్కృతి కనుమరుగైపోతున్న స్థితిలో ఇలాంటి కళారూపాలు ప్రజలను ఐక్యం చేసేందుకు, శ్రమ జీవులు సేదతీరేందుకు, సామరస్య భావాలు నెల కొనేందుకు దోహదపడతాయని తెలిపారు. రైతులు పండిన పత్తి, పొగాకు, శనగ, మిర్చి, వరి పంటలు కొనే దిక్కు లేదని తెలిపారు. అర కొరగా కొన్నా రైతులకు గిట్టుబాటు కావడం లేదన్నారు. ఆహార భద్రత, కనీస మద్దతు ధరల చట్టం, ఉపాధి హామీ చట్టం లాంటివి గ్రామ సీమలను కాపాడతాయని తెలిపారు. ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు.కోలాటం మాస్టారు అంగలకుర్తి జాంబులు, దిలీప్, ఎ.సూరిబాబు, మల్లెల బాబురావు బృందం ఆలపించిన కోలాటం పాటలు ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కెజి.మస్తాన్, సిపిఎం మండల కార్యదర్శి మల్లెల కొండయ్య, మండల నాయకులు అంగలకుర్తి చిన్న బ్రహ్మయ్య, మల్లెల చిన్న పేతురు, ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, ఎం. పెద్ద పేతురు, ఎల్.దావీదు, అంగలకుర్తి మల్లికార్జునరావు, మహిళా సంఘం నాయకులు ఎ.మాధవి, ఎ.విశ్రాంత పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా 'మోటుపల్లి'

- ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ వెంకటమురళి
- పూర్వ శాసనాల భద్రతకు చర్యలు
- లోహ విగ్రహాలను ఇక్కడికి తెప్పించేందుకు చర్యలు



వీరభద్ర స్వామి ఆలయం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మోటుపల్లిను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే పనులు ఊపందుకున్నాయి. రాజుల కాలంలో మోటుపల్లి సముద్రతీరం ప్రముఖ ఓడరేవుగా, వర్తక కేంద్రంగా వెలుగొందింది. ఇక్కడి నుంచి భారీ ఎత్తున ఎగుమతులు, దిగుమతులు జరిగాయి. కాలక్రమంలో తన ప్రాచిత్యాన్ని కోల్పోయిన మోటుపల్లి ప్రాచీన ప్రాశస్త్యాన్ని వెలుగులోకి తెస్తూ పర్యాటకంగా అభివద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రణాళిక రచించారు. చారిత్రిక పరిశోధకుల ద్వారా మోటుపల్లి ప్రాచిత్యం గురించి తెలుసుకున్న కలెక్టర్ ఆప్రాంతాన్ని పలుమార్లు సందర్శించారు. గ్రామస్తులు, వీరభద్ర స్వామి దేవస్థానం కమిటీ, మోటుపల్లి హెరిటేజ్ సొసైటీ సభ్యులతో తరచుగా సమావేశమై అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

కాకతీయులు, చోళ రాజుల నాటి అభయ శాసనాల భద్రత, కాకతీయ గణపతి దేవుని అభయ శాసనం, అన్న పోతారెడ్డి అభయ శాసనం, ప్రౌఢ దేవరాయల అభయ శాసనాలను భద్రపరిచే చర్యలు చేపట్టారు. ఆ ప్రాంతంలో శ్రీకష్ణదేవరాయులకు ముందు కొండవీటి రాజుల శాసనాలు, కాకతీయుల నాటి శాసనాలు వెలుగులోకి వచ్చాయి.ఇక్కడ గతంలో జరిపిన తవ్వకాలలో చారిత్రాత్మక పంచ లోహ విగ్రహాల లభ్యం కాగా వాటిని విజయవాడ, హైదరాబాద్ లోని నాంపల్లి స్టేట్ మ్యూజియంలో భద్రపరిచారు. వాటిని ఇక్కడకు తెప్పించే చర్యలు చేపట్టారు. విజయవాడలోని బాపూ మ్యూజియంలో భద్రపరిచిన వీరభద్ర స్వామి విగ్రహాన్ని మోటుపల్లికి తెప్పించనున్నారు. మోటుపల్లి ఆలయంలో తమిళం, సంస్కృతంలో ఉన్న అభయ శాసనాలను అందరికి అర్ధమయ్యేలా తెలుగులోకి అనువందించి రాళ్లపై చెక్కించారు. వీరభద్ర స్వామి దేవాలయానికి ప్రాచీన వైభవం తెచ్చేలా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక కోదండరామ దేవాలయానికి సమీపంలోని ఎ5.8 సెంట్ల భూమిని భూమిని ఆలయానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మోటుపల్లి సముద్రతీరంలో 100 ఎకరాల సొన భూమిని ఏపీటీడీసీకి కేటాయించి అందులో బయోడైవర్సిటీ పార్కును అభివద్ధి పరచాలని నిర్ణ యించారు.ఈ భూమిలో ఎలాంటి కట్టడాలు కట్ట కూడదని షరతులు విధించనున్నారు.

కాకతీయులు, చోళరాజుల నాటి శాసనాలు, పంచలోహాలను స్థానికంగా భద్రపరచడానికి మ్యూజియం నిర్మించాలని నిర్ణయించారు. ఇక్కడ మ్యూజియం నిర్మాణంకోసం పురావస్తు శాఖకు సమగ్ర నివేదిక పంపారు. ఈ ప్రాంతానికి చెందిన ప్రాచీన సంపద ప్రస్తుతం హైదరాబాద్, చెన్నై , విజయవాడ మ్యూజియంల్లో ఉన్న నేపథ్యంలో వాటిని ఇక్కడికి తెప్పించడానికి ప్రతిపాదనలను సిద్ధం చేశారు. ఎంతో ప్రాచుర్యం పొందిన విలువైన విగ్రహాలు పొరుగు రాష్ట్రాల నుంచి ఇక్కడికి తెచ్చి భద్రపరిచే చర్యలు చేపట్టారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ఉన్న చారిత్రాత్మక సంపదను భద్రపరచడం, ప్రజలందరూ సందర్శించేలా పర్యాటక ప్రాంతాలుగా అభివద్ధి చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వ నిధులతో, ఎన్జీవోల సహకారంతో మోటుపల్లిని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దనున్నారు.